RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 15 ఆదివారం సంపుటి : 28 సంచిక : 294





## మండలం లోని సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవమే...!

2 లో

# సీఎం. ఆర్. ఎఫ్ తో పేదల ప్రాణాలకు బరోసా



### - మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

(అగ్ని ప్రతినిధి, ఒంగోలు)

సీఎం.ఆర్.ఎఫ్ తో రాష్ట్రం లోని ఎందరో పేదల ప్రాణాలు కాపాడుతున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కొండపి నియోజకవర్గంలో పలువురికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన శనివారం తూర్పునాయుడు పాలెం లోని తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

2 లో

### యర్రగొండపాలెం మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు

# టీడీపీ కైవసం







అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(డిసెంబర్ 14):

మండలం లోని సాగునీటి సంఘాల ఎన్నికలు టీడీపీ కైవసం కావడంతో పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టపాసులు పేల్చి తెలుగుదేశం పార్టీ కూటమి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు.నూతన సంఘాలకు యర్రగొండపాలెం

2 లో

## ప్రశాంత వాతావరణంలో సాగునీటి సంఘం ఎన్నికలు




### - నియోజకవర్గంలో సాగునీటి సంఘాలన్ని ఏకగ్రీవం

అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 14):

గిద్దలూరు నియోజకవర్గంలో నిర్వహించిన సాగునీటిసంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికలలో గిద్దలూరు నియోజకవర్గం లోని ఆరు మండలాల్లోని మొత్తం 51 స్థానాల్లో సాగునీటి సంఘం చైర్మన్లుగా, వైస్ చైర్మన్లుగా తెలుగుదేశం పార్టీకి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికలో ఏకగ్రీవంగా గెలుపొందిన సాగునీటి సంఘం చైర్మన్లను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అభినందించి, శుభాకాంక్షలు తెలియచేశారు.

# సజావుగా ముగిసిన నీటి సంఘ ఎన్నికలు



అగ్ని న్యూస్,తర్లుపాడు,(డిసెంబర్ 14):

రైతులకు ఆయకట్టు పరిధిలో సాగునీటి ఇబ్బందులు తొలగించి చివరి భూములకు నీరందించేలా పర్యవేక్షణ చేసేందుకు కాలువల వారీగా సాగునీటిసంఘాలకు శ్రీకారం చుట్టారు. పంట కాలువల, మురుగు కాలువల మరమ్మతులు, రైతుల సమస్యలను నేరుగాఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 1999లో ఏర్పాటుచేసి ఎన్నికలు నిర్వహించారు. రాష్ట్ర విభజన తర్వాత 2015 లో ఆ సంఘాలను టీడీపీ సర్కార్ పునరుద్ధరించింది. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 సాగునీటి సంఘాలను విస్మరించి పంట కాలువలను వైఎస్సార్సీపీ సర్కార్ నాశనం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల యొక్క సమస్యలను త్వరితగతిన పూర్తి చేసినందుకు మరలా నీటి సంఘాలను పునరుద్ధరించింది. అందులో భాగంగానే నేడు మండలంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. తర్లుపాడు మండలంలోని మీర్జపేట గ్రామం నీటి సంఘం అధ్యక్షురాలుగా పి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా ఎం. నాసరయ్య, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి ఏ వెంకటేశ్వర్లు తెలిపారు.తుమ్మలచెరువు

2 లో

## మండలం లోని సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవమే...!

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (డిసెంబర్ 14):

మండలం లోని సాగునీటి సంఘాలన్నీ ఏకగ్రీవమయ్యాయి. మండలం లోని భూపతిపల్లి ప్రెసిడెంట్ గొలమారి లక్ష్మీదేవి, వైస్ ప్రెసిడెంట్ వెన్న వెంకటరెడ్డి,మార్కాపురం-1ప్రెసిడెంట్ గా దగ్గుల శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా రుద్రపు శ్రీనివాసులు, మార్కాపురం-2 ( బోడపాడు) ప్రెసిడెంట్ రూపనగుడి వెంకటేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ఆరేపల్లి వెంగళయ్య లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. పెద్ద నాగులవరం ప్రెసిడెంట్ పిన్నిక పెద్ద అల్లూరయ్య, వైస్ ప్రెసిడెంట్ తురక ఏడుకొండలు తిప్పాయిపాలెం ప్రెసిడెంట్ కటకం పోలిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బాసాని అల్లూరమ్మ, పెద్దయాచవరం ప్రెసిడెంట్ మారత్తు గాలెమ్మ, వైస్ ప్రెసిడెంట్ పిల్లిబోయిన చిన్న కోటయ్య లు ఏకగ్రీవం అయ్యారు. శివరాంపురం ప్రెసిడెంట్ దొండేటి సాయిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వడ్లమూడి వెంకట సుబ్బయ్య, వేములకోటప్రెసిడెంట్ కర్రా నర్సిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గుంజే రంగమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

## సీఎం. ఆర్. ఎఫ్ తో పేదల ప్రాణాలకు బరోసా

మొదటి పేజీ తరువాయి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## యర్రగొండపాలెం మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు టీడీపీ కైవసం

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు శుభాకాంక్షలు తెలిపారు. యర్రగొండపాలెంప్రెసిడెంట్ గా కొప్పర్తి వెంకట రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ఆముదం గంగిరెడ్డి, మురారిపల్లి ప్రెసిడెంట్ గా బాసం లక్ష్మి రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ గా కైపు వెంకట రెడ్డి, వెంకటాద్రిపాలెంప్రెసిడెంట్ గా బోడ చెన్న వీరయ్య, వైస్ ప్రెసిడెంట్ గా దూదేకుల బాదుల్లా లు ఎన్నికయ్యారు. అలాగే అమానిగుడిపాడుప్రెసిడెంట్ పుచ్చకాయల చిన్న అంకయ్య,వైస్ ప్రెసిడెంట్ ఒంటేరు రాజయ్య, కొలుకులప్రెసిడెంట్ గా కర్రె నరసమ్మ వైస్ ప్రెసిడెంట్ గా గల్లా బాదరయ్య లు, గంగపాలెం ప్రెసిడెంట్ గా మాగులూరి బక్కయ్య,వైస్ ప్రెసిడెంట్ తోట గురువర్ధిని లు ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

## సజావుగా ముగిసిన నీటి సంఘ ఎన్నికలు

మొదటి పేజీ తరువాయి

గ్రామనీటి సంఘం అధ్యక్షులుగా రావి చిన్న కాశిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పి కాశయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి టి సుకుమార్ తెలిపారు. కొండారెడ్డిపల్లి గ్రామ నీటి సంఘం అధ్యక్షులుగా యు. చినరాజమ్మ, ఉపాధ్యక్షులుగా ఏ రత్తమ్మ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి చక్రపాణి ప్రసాద్ తెలిపారు. అలాగే పోతలపాడు గ్రామ నీటి సంఘం అధ్యక్షులుగా బి ఎల్లయ్య, ఉపాధ్యక్షులుగా జి చిన్న కాశిరెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి యు విజయభాస్కర్ తెలియజేశారు. ఈ ఎన్నికలు తర్లుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బి బ్రహ్మనాయుడు పర్యవేక్షణలో ప్రశాంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ లు షరీఫ్, ఖాసీం వలి, కాశీశ్వర రెడ్డి, సర్వేయర్ మస్తాన్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, మణిక్రిష్ణ, వెంకటరెడ్డి, శ్రీను, శంకర్, టీడీపీ నాయకులు రావి బాషా పతి రెడ్డి, ఉడుముల చిన్నపరెడ్డి,గుర్రపూసల నరసింహ, పులివేముల ఏసుదాసు, పెసల కృష్ణ, మేకల అచ్చిరెడ్డి,బొంబాయి వలి, కూనపులి మహేష్, మేకల నాగార్జున రెడ్డి, రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు

## ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## వి హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(డిపిసెంబర్14):

వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆద్వర్యం లో పట్టణంలోని మానసిక వికలాంగుల అనాధ శరణాలయంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య మాట్లాడుతూ మనమంతా ఒక్కటై కదిలితే కాని పనులు అవుతాయి, మనలో ఎప్పుడైతే ఐక్యత లోపిస్తాదో అప్పుడు మనము ఎన్ని డిమాండ్లు చేసినా ఒక్క డిమాండ్ కూడా నెరవేర్చుకోలేం అని స్పష్టంగా చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సింగిల్ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం కేటాయించి, పక్కా గృహాలు నిర్మించాలని ఆయన డిమాండ్చేశారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ఐదు లక్షల వరకు సబ్సిడి రుణాలు అందించాలని, అలాగే ప్రభుత్వం వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి కణమాల చిన్నాకోటేశ్వరరావు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం లో రెండు వందల రోజులు పని దినాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు చేదూరిసుధాకర్, టి.బ్రహ్మరెడ్డి, ఏ.శ్రీను, షేక్. నాసరు వలి, కే శ్రీను, బి.మురళీ, టి.వెంకటేశ్వర్లు లతో పాటు 50 మంది వికలాంగులు పాల్గొన్నారు.

## అయ్యప్ప భక్తుల సద్ది కార్యక్రమంలో బీజేపీ నాయకులు



అగ్ని న్యూస్,గిద్దలూరు (డిసెంబర్ 14):

పట్టణానికి చెందిన టి డి పి నాయకులు, మాజీ బలిజ సంఘం నాయకులు ఎల్లా శ్రీనివాసులు శనివారం అయ్యప్ప భక్తులకు సద్ది కార్యక్రమం ఏర్పాటు చేశారు. గిద్దలూరు అసెంబ్లీ ప్రజల కు అయ్యప్ప స్వామి అనుగ్రహముతో పాడి పంటలు బాగా పండాలని అన్ని విధాల స్వామి అనుగ్రహం ఎల్ల వేళలా ఉండాలని కోరుకోవడం జరిగింది. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, టి డి పి నాయకులు ఎల్లా ఉదయ్ కిరణ్, ఎల్లా రఘు వంశీ, పసుపులేటి శ్రీనివాసులు(బలిజ సంఘం ప్రధాన కార్యదర్శి),నర్సి రెడ్డి,అబ్బు ఓబయ్య,రఘుపతి మోహన్,
నరసింహ యాదవ్, పలువురు నాయకులు ఈ కార్య క్రమం లో పాల్గొన్నారు.

## నామినేషన్ వేయకుండా అడ్డుకున్నారని నామినేషన్ పత్రాలు చింపి నిరసన



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 14):

మండలం లోని మురారిపల్లి గ్రామంలో నీటి సంఘాల ఎన్నికల్లో ఇందరగోళం ఏర్పడింది.నీటి సంఘాల ఎన్నికల్లో నామినేషన్ వేయకుండా పోలీసులు అడ్డుకున్నారని టీడీపీ రెబల్ అభ్యర్థి పోతిరెడ్డి రమణా రెడ్డి ఆందోళన చేశారు. యర్రగొండ పాలెం తహశీల్దార్ బాల కిషోర్ నామినేషన్ వేయడానికి నో అబెష్ట్రక్షన్ సర్టిఫికెట్ ఇచ్చారని, ఎస్సై చౌడయ్య కావాలని నన్ను అడ్డుకున్నారని ఆరోపించారు. నామినేషన్ వేయడానికి సమయం అయిపోవడంతో టిడీపీ రెబల్ అభ్యర్థి పోతిరెడ్డి రమణా రెడ్డి నామినేషన్ పత్రాలను చించేసి నిరసన వ్యక్తం చేశారు.

## దేవరాజు గట్టు నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 14):

మండలం లోని దేవరాజు గట్టు నీటి సంఘం ఎన్నికలు యర్రగొండపాలెం తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మెట్టు శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర నాయకులు గుమ్మా గంగరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అద్యక్షులు గా గుమ్మా అచ్చయ్య, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ పీరా, టి.సీ,సభ్యులు గా దండా వెంకటేశ్వర్ రెడ్డి, తాళ్ళ చిన్న ఆవులయ్య, జవ్వాజి నారాయణమ్మ, మిరియాల చెన్నకేశవులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో తిరుమల రెడ్డి చిన్న వెంకటరెడ్డి, తిరుమల రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పాముల పోలురాజు, పోకలు గంగయ్య, వెన్నా సుబ్బారెడ్డి,అన్నెం నాగేశ్వరరెడ్డి, మెట్టు రామిరెడ్డి, గుమ్మా వెంకటేశ్వర్లు,సయ్యద్ ఖాసుమియా, సయ్యద్ మహబూబ్ బాషా, కత్తి కార్తీక్ పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## పెద్దారవీడు నీటి సంఘం అధ్యక్షులుగా గొట్టం వెంకట రఘురామిరెడ్డి



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 14):

పెద్దారవీడు నీటి సంఘం అధ్యక్షులుగా గొట్టం వెంకట రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా వల్లూరి నారాయణమ్మ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. వారిని మండల టిడిపి మాజీ అధ్యక్షులు గొట్టం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వల్లూరు సుబ్బారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు గొట్టం వెంకటరెడ్డి, టిడిపి నాయకులు గొట్టం రామకృష్ణారెడ్డి, జానపాటి కోటేశ్వర రావు, దేశి రెడ్డి చిన్నకాశిరెడ్డి, అల్లు వెంకట్ రెడ్డి, గుండారెడ్డి కృష్ణారెడ్డి,అల్లు నారాయణరెడ్డి,సంకుల పెద్ద కోటయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారికి ప్రజలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఓబులక్కపల్లె నీటి సంఘం అధ్యక్షులు గా కొండారెడ్డి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 14):

పెద్దారవీడు మండలం ఓబులక్కపల్లి గ్రామం నీటి సంఘం అధ్యక్షులుగా దుగ్గెంపూడి కొండారెడ్డి, ఉపాధ్యక్షులుగా దుగ్గెంపూడి మల్లారెడ్డి, కొండారెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతినిధులు, ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు కి హృదయం పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బద్వీడు చెర్లోపల్లి గ్రామ నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 14):

మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామం నీటి సంఘం అధ్యక్షునిగా ఆకుమల్ల వెంకటేశ్వర్ రెడ్డి. ఉపాధ్యక్షులుగా కంచర్ల తిరుపాలు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ సర్పంచి ఆకుమల్ల శ్రీనివాసరెడ్డి, బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి, బద్వీడు టిడిపి నాయకులు తిరుపాలు, పలువురు అభినందనలు తెలిపారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
15 ఆదివారం , డిసెంబర్ 2024


## బీసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా సారె శివయ్య



అగ్ని న్యూస్, గిద్దలూరు (డిసెంబర్ 14):

బీసీ సంక్షేమ సంఘం గిద్దలూరు మండల అధ్యక్షులు గా సారె శివయ్యను నియమించినట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ ఆదేశాల మేరకు నియమించి నియామక పత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ యూత్ అధ్యక్షులు బోధనబోయిన అరుణ్ కుమార్ యాదవ్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా ఆధ్వర్యంలో నేడు పొట్టి శ్రీరాములు వర్ధంతి




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (డిసెంబర్ 14):

నియోజకవర్గ శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయము 11 గంటలకు పట్టణం లోని వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి చిన్న ఓబుల రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి బాధ్యులుసచివాలయ కన్వీనర్ లు, గృహ సారధులు, సోషల్ మీడియా కన్వీనర్ లు అందరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**- ఎస్పీ కి వినతి పత్రం అందజేసిన ఏపీయుడబ్లూజే**




అగ్ని న్యూస్,ఒంగోలు (డిసెంబర్ 14):

ఇటీవల హైదరాబాదు లో టీవీ9, సుమన్ చానెల్ ప్రతినిధులు, అలాగే పులివెందుల నియోజకవర్గంలో సాగునీటి ఎన్నికల కవరేజీ కోసం వెళ్ళిన జర్నలిస్టులపై అనాగరికంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ, అలాగే దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఏపీయుడబ్లూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఏ అర్. దామోదర్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీని కలసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఏ.సురేష్, జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, కార్యదర్శి డి. కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకట రావు, కార్యదర్శి ఇ. శంకర్, యూనియన్ నాయకులు పగడాల శ్రీనివాస్, కోనూరు శ్రీనివాస్, సాక్షి సాబీర్, 99 టివి స్టాఫర్ రంగారావు, పట్నం శ్రీనివాసులు (సివిఆర్) తదితరులు ఉన్నారు.

## శ్రీ మత్ పర్వతవర్ధని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు



అగ్ని న్యూస్,తర్లుపాడు (డిసెంబర్ 14):

మండలం లోని నాగేళ్లముడుపు గ్రామం లో మార్గశిర పౌర్ణమి సందర్భంగా శ్రీ మత్ పర్వతవర్ధని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు కూనపులి ప్రసాద్, వేద మంత్రోచ్చారణలతో సాయంత్రం ప్రదోష కాలంలో గణపతి పూజ, రామలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, పర్వతవర్ధిని అమ్మవారికి శ్రీచక్రార్చన, గురు స్వామి వాడేల కృష్ణ ప్రసాద్ శ్రీ హరిహర సుత అయ్యప్ప స్వామి వారికి పడిపూజ నిర్వహించారు . విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# కొమరోలు పంచాయతీ నీటి సంఘ ఎన్నిక ఏకగ్రీవం

అగ్ని న్యూస్,కొమరోలు (డిసెంబర్ 14):

మండలం లోని కొమరోలు గ్రామ పంచాయతి నీటి సంఘ ఎన్నిక ఏకగ్రీవం అయింది.సభ్యులందరు ఎన్నుకొని అలాగే వారిలో నుండి అధ్యక్షుడిగా పడిదప్పల చెరువు కి వీరంరెడ్డి శ్రీరామ్ రెడ్డి, దామర్ల చెరువు కి గోడి శ్రీరామ్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. సభ్యులందరికీ ముత్తుముల సంజీవరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సానికవరం నీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవం



అగ్ని న్యూస్,పెద్దారవీడు (డిసెంబర్ 14):

మండలం లోని సానికవరం గ్రామంలో శనివారం జరిగిన వాటర్ షెడ్ చైర్మన్ ఎన్నిక లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గుంటక రవి శంకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గుంటక యోగి రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు, పి వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గుంటక రమణారెడ్డి, నక్క శ్రీను, పానుగంటి రమణయ్య, పానుగంటి చిన్న రంగయ్య, , పోలిపోయిన శ్రీనివాసులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# శరత్ కు మదర్ థెరీసా అవార్డ్



అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్14):

మాస్టర్ ఎడ్యుకేషనల్ అండ్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదరణ వెల్ఫేర్ సొసైటీ సహకారం తో శరత్ బాబు కు మదర్ థెరీసా సేవా పురస్కారాన్ని నేషనల్ ఎన్ జీ ఓ క్లబ్ స్టేట్ ప్రెసిడెంట్ కోడూరి వెంకటేశ్వర రావు అందించి అభినందించారు. కోడూరి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ దివ్య హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ శరత్ పేదలకు అందిస్తున్న సేవలను గుర్తించి అవార్డ్ అందజేయడం జరిగింది అన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి శరత్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలు పేదలకు ఉపయోగ పడుతున్నాయని, దాతల సహకారంతో తను చేస్తున్న సేవలు అందరికీ ఆదర్శం అన్నారు. ఈ సందర్బంగా ఆదర్శ పౌరుల నిర్మాణ సంస్థ అధ్యక్షులు రెడ్డి వల్లారెడ్డి, వేణుగోపాల స్వామి దేవస్థానం మాజీ అధ్యక్షులు ఓ వెంకటయ్య, వాసవి క్లబ్ సభ్యులు సూరే నాగేశ్వరావు, పెరికే జయరావు చేతుల మీదుగా శరత్ ను ఘనంగా సన్మానించి మెమంటో, ప్రశంసా పత్రం అందించి అభినందించారు. ఈ కార్యక్రమం లో బి ప్రభాకర్, పి. గోపాల కృష్ణయ్య, లోక్కు సుమన్ తదితరులు పాల్గొన్నారు




## తిమ్మరాజు చెరువు సంఘం ఛైర్మన్ గా నల్లగట్ల నర్సయ్య




అగ్నిన్యూస్,గిద్దలూరు(డిసెంబర్14):

మండలంలోని ముండ్లపాడు గ్రామంలోని ఓబుళపతి తిమ్మరాజుచెరువుకు చెందిన నీటి సంఘం ఛైర్మన్ గా నల్లగట్ల వెంకట నర్సయ్య, వైస్ ఛైర్మన్ గా వెలిగండ్ల బాల అంకిరెడ్డి లు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను ముండ్లపాడు ఉప సర్పంచ్ కడియం శేషగిరి రావు, బొమ్మినేని వెంకటేశ్వర్లు, అరిగేల వీరనారాయణ, మండ్ల వెంకటేశ్వర్లు, మండ్ల రంగనాయకులు లు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ రైతులు పాల్గొన్నారు.




## బోడపాడు గ్రామ నీటి సంఘం అధ్యక్షులుగా వెంకటేశ్వర రెడ్డి



అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 14):

మండలం లోని బోడపాడు గ్రామ నీటి సంఘం చైర్మన్ గా రూపనుగుడి వెంకటేశ్వర రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా ఆరేపల్లి వెంగళయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి మండల తెలుగుదేశం పార్టీ యూత్ నాయకులు, బోడపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు బొగ్గు శేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు గంగిరెడ్డి రామకృష్ణారెడ్డి, గ్రామ నాయకులు టి సి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.





# చిన్న చెరువు చైర్మన్ గా చాగంటి

అగ్ని న్యూస్, పొదిలి (డిసెంబర్ 14):

మండల కేంద్రం పొదిలి లోని చిన్న చెరువు నీటి సంఘం చైర్మన్ గా చాగంటి కోటేశ్వర రావు, వైస్ చైర్మన్ గా ముళ్ళ మఖ్బుల్ లు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆశీస్సులతో పొదిలి టౌన్ అధ్యక్షులు ముల్లా కుద్దూస్ , పొదిలి మండలం అధ్యక్షులు మేగడ ఓబుల్ రెడ్డి, తెలుగు యువత పోపూరి నరేష్ బాబు ల కృషి తో మండలం లోని అన్ని స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# మార్కాపురం నీటి సంఘం అధ్యక్షులు గా దగ్గుల శ్రీనివాస్ రెడ్డి

అగ్ని న్యూస్, మార్కాపురం (డిసెంబర్ 14):

మండల కేంద్రం మార్కాపురం లోని చెరువు కు సంబంధించిన నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. నీటి సంఘం అధ్యక్షునిగా తూర్పు వీధి కి చెందిన దగ్గుల శ్రీనివాస్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మార్కాపురం చెరువు నీటి సంఘం డివిజన్ లోనే ప్రతిష్టాత్మకమైనది గా భావిస్తారు. ఏకగ్రీవంగా చైర్మన్ గా ఎన్నికైన శ్రీనివాస్ రెడ్డి ని పలువురు ప్రముఖులు అభినందించారు.

# వైభవంగా పడిపూజ ఉత్సవం



అగ్ని న్యూస్, ఒంగోలు (డిసెంబర్ 14):

ఒంగోలు పట్టణంలోని ముంగమూరు డొంక సమీపంలో ఉన్న కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి గృహం లో శనివారం అయ్యప్ప పడిపూజ ఉత్సవం వైభవంగా నిర్వహించారు. నగరంలోని ఎకెవికె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి పడిపూజ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూజలు, అభిషేకాలు,భజన లతో కార్యక్రమం కన్నుల పండువగా జరిగింది కార్యక్రమంలో వెంకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)